

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శనివారం 4 అక్టోబరు 2025
పేజీలు 8


# జీఎస్టీ తగ్గింపుతో జీవన ప్రమాణాలు మెరుగు

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సులో ఎంపి మాగుంట
## హాజరైన ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ పి.రాజాబాబు, మేయర్ సుజాత





ఒంగోలు, మేజర్‌న్యూస్: వ్యవసాయం, అనుబంధాల రంగాల రైతులు ఉపయోగించే యంత్రాలపై జీఎస్టీ12 శాతం నుండి 5 శాతం తగ్గింపు జరగడం వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతుందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్.ఆర్.ఎం హై స్కూలులో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలసి పాల్గొని ఈ సందర్భంగా నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మినీ స్టేడియం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధాల రంగాల రైతులు ఉపయోగించే యంత్రాలపై జీఎస్టీ 12 శాతం నుండి 5 శాతం తగ్గింపు జరగడం వలన వారి జీవన ప్రమాణాలు

మిగతా 6లో



### జీఎస్టీ తగ్గింపు ఫలాలు

# ప్రజలకు అందాలి

### వ్యాపారులు, చార్టెడ్ అకౌంట్లతో సమావేశంలో 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్క రణల ప్రభావం వల్ల ప్రయోజనాలు ఏమిటి, ఆ ప్రయోజనాలు ఏవిధంగా ప్రజలకు బదలాయింపు జరగాలి, వినియోగదారుల కొనుగలు శక్తి ఎలా పెరుగుతుంది మరియు దేశ ఆర్థిక వ్యవస్థ పైన సానుకూల ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశాల గురించి ప్రజలకు మరియు వినియో గదారులకు జరిగే మేలుపై అవగా హన కల్పించడానికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు శుక్రవారం ఒంగో లులోని కలెక్టరేట్‌లో నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా ఇరవై సూత్రాల అమలు కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్, అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్

మిగతా 6లో

# క్షేత్రస్థాయిలో పథకాలు అమలు చేయాలి




### అధికారులను ఆదేశించిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

### పాల్గొన్న జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర శాఖల అధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేసేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎంపి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రాయోజిత కార్యక్రమాల అమలుపై ఎంపి, కలెక్టర్ పి.రాజా బాబుతో కలసి సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల

మిగతా 6లో

# జిల్లాలో 6859 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు లబ్ది

### మున్సిపల్ సేవలు ఇంకా మెరుగుపడాలి - ఎన్నికల క్లెయిమ్స్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

### సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పైప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి: కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లా 6 నియోజకవర్గాలలో నిర్వహించే ఆటో, క్యాబ్ డ్రైవర్స్ సేవ కార్యక్రమాన్ని అధికారులు సమన్వ యంతో పనిచేసి విజయవంతంగా జిల్లాలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం రాత్రి స్థానిక జిల్లా కలెక్టర్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆటో, క్యాబ్ డ్రైవర్ సేవ, మున్సిపల్ సేవలు, ఎన్నికల క్లెయిమ్స్, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వంటి అంశా లపై రవాణా శాఖ, జిల్లా అధికా రులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తహశీ ల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లు సేవ కార్యక్ర మాలకు సంబంధించి జిల్లాలో 6 నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేల తో కలసి విజయవంతంగా నిర్వహించ దానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని

మిగతా 8లో




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మహిషాసురమర్ధనిగా త్రిశక్తి పీఠంలో అమ్మ



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రేణింగవరం లో వేంచేసి ఉన్న త్రిశక్తి పీఠంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పలు రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నాయకులు బో రెడ్డి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలోఅద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున రావు, ఎస్సై వినోద్ బాబు లు త్రి శక్తి పీఠంలో పూజలు నిర్వహించారు. సీఐ, ఎస్సైలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అర్చకులు అమ్మవారి శేష వస్త్రాన్ని , ప్రసాదాలను అందజేశారు. ప్రతినిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. వందలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహిస్తున్నారు. లలితా సహస్రనామ పారాయణం చేశారు.నాయకులు బోరెడ్డి ఓబుల్ రెడ్డి, దేవస్థాన ధర్మకర్త ఇరిగెల అచ్చిరెడ్డి , శీలం ప్రసాద్ రెడ్డి, శివరాత్రి వెంకటస్వామి, అంబటి రామకృష్ణారెడ్డి ,కూణం సుబ్బారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు శరన్నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పూజ అనంతరం భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## సాయిబాబా వారి మహా సమాధి దర్శనం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 107 వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా బాబా వారి మహా సమాధి దర్శనాన్ని ఏర్పాటు చేశారు. జ్యోతులు వెలిగించి ధూపహారతి,అష్టోత్తర పూజలు, శేషాహారతి నిర్వహించారు. సాయిబాబా వారి సమాధి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు విచ్చేసి సమాధి వద్ద పూజలు నిర్వహించారు.శుక్రవారం దేవస్థానం ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,బొలిశెట్టి బాలకృష్ణమూర్తి,బూర్ల విజయకుమార్,కొన్ని పాటి వెంకటేశ్వరరావు,మెంట సాంబశివరావు,కూరాల రవికుమార్, చెన్నగిరి రాంబాబు, తూనుగుంట్ల శ్రీధర్,తూనుగుంట్ల సురేష్,బట్టు రమేష్ బాబు,మాటూరు జగన్నాధ రావు,బూర్ల కిరణ్ కుమార్ తదితర సభ్యులు పర్యవేక్షించారు.



## శ్రీవాసవి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో షమీ పూజ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రీ వాసవి అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల చివరి రోజైన విజయ దశమి సందర్భంగా శమి పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా.. లక్ష్మీపార్వతి దంపతులు పూజలు నిర్వహించారు.పూజలను వల్లూరి చరణ్ సాయి శర్మ,వంకేశ్వరం హరికృష్ణ శర్మలు పూజలు జరిపించారు.అధిక సంఖ్యలో మహిళలు భక్తులు విచ్చేసి పూజా కార్యక్రమాలను వీక్షించారు. శరన్నవరాత్రులు చివరి రోజు అయిన 11వ రోజు వాసవి అమ్మ వారు శ్రీ రాజేశ్వరి దేవిగా,పార్వతీ అమ్మ వారు శ్రీ పుష్పశయ్యా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారి పూజలో 18 మంది దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవాలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.లక్కీ డీప్ ప్రైజులను ఊటుకూరు వెంకట ప్రవీణ్, శ్రావ్య,ఆలపాటి సురేంద్ర, చన్నా దినేష్ తదితరులు స్పాన్సర్ చేశారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని, మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయంలోమరియు స్థానిక ఆర్యవైశ్యసంఘంఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదీన ఘనంగా వేడుకలు జరిగాయి.ఈసందర్భంగా మహాత్మునిసేవలనుస్మరించుకుంటూ పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వర్ రెడ్డి, టైపిస్టు రమణారెడ్డి, ఇతరసిబ్బంది పాల్గొన్నారు. వారు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..........**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శ్రీశైలం వాసవి సముదాయ సత్రం సభ్యులు పోలేపల్లి జనార్ధన్, తర్లుపాడు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేణుగోపాలస్వామి ఆలయ, ధర్మకర్తజవాజి విజయభాస్కరరావు, గాంధీ విగ్రహా నికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, వెలుగొండ ఆర్యవైశ్య సంఘం సత్రం చైర్మన్ కశెట్టి జగన్ బాబు, కూడా పాల్గొని మహాత్ముని చిత్రపటానికి పుష్పాంజలిఘటించారు. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు, నెహ్రూ యూత్ అధ్యక్షులు పుల్లయ్య, మాజీ ఏయంసి డైరెక్టర్, గోసువెంకటేశ్వర్లు, రిటైర్ తహసీల్దార్ పార్లపల్లి ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చినమనగొండ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ తాసిల్దార్, మెండెం రామయ్య, గాయం లక్ష్మిరెడ్డి, కొలగట్ల నారాయణ రెడ్డి, దొగిపర్తి మల్లికార్జున, జవాజి వెంకటేశ్వర్లు, గునుపూడి వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఎలుకల నివారణకు చర్యలు



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో నేడు అనగా శనివారం ఉదయం 9 గంటలకు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం జరుగుతుందని స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సామూహిక ఎలుకల నివారణకు గ్రామ వ్యవసాయ సహాయకులకు ఇచ్చిన ఒక్క రోజు శిక్షణలో ఆయన మాట్లాడుతూ సామూహికంగా గ్రామంలోని రైతులంతా కలసి ఎలుకలున్న బొరియల్లో ఒక కిలో ఎర తయారీకి 960 గ్రా. నూకలు, 20 గ్రా. నూనె, 2 గ్రా. బ్రోమోడయోలిన్ కలిపి విషపు ఎరను తయారుచేసికొని ఎలుకలున్న బొరియకు 10 గ్రా.ల వంతున పెట్టుకోవాల న్నారు. వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడ యోలిన్ మందును ఉచితంగా అందజేస్తామని, ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద 96:22 నిష్ప త్తిలో ఎరను తయారు చేసి ఇస్తారన్నారు. ముం దుగా రైతులు ఎలుకలున్న కన్నాలను గుర్తించి పొలంలో గుర్తింపు మార్కింగ్ చేసికోవాలని, బొరియలు గుర్తింపుకై అన్ని బొరియలు మట్టితో కప్పి, మరుసటి రోజు ఎన్ని కన్నాలు తెరుచుకుంటే అన్ని ఎలుకలున్నట్లు గుర్తించవచ్చన్నారు. రైతుల పొలాల వద్దకు ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు పర్యటించి విషపు ఎరను బొరియల్లో పెడతారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై కార్మికుల ర్యాలీ




రేపల్లె, మేజర్‌న్యూస్: పేద మధ్య తరగతి వర్గాలకు చేనేత జౌళి రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఇసుకపల్లి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఆధ్వర్యంలో సూపర్ జివిస్టి సూపర్ సేవింగ్స్ పై నేత కార్మికులు ప్రజాప్రతినిధులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అనగాని మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేద మధ్యతరగతి వర్గాలకు చేనేత జోలి రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ గిఫ్ట్ అని అన్నారు. డబ్బులు ఇంజన్ సర్కార్ ఏపీలో డబుల్ బెనిఫిట్స్ పై చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ పాలక మండల సభ్యులు జీవీ నాగేశ్వరావు మాట్లాడుతూ తగ్గిన చేనేత జివిస్టి పన్ను చేనేత రంగానికి ఎంతో మేలు చేకూర్చి ందని దీనివలన చేనేత వస్త్రాల కొనుగోలు బాగా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ మేనేజర్ కౌతరపు శోభన్ బాబు కౌతరపు వెంకట నాంచారరావు చేనేత సొసైటీ సభ్యులు, జౌళి శాఖ అధికారులు ప్రశాంత్, అంజనా దేవి, టిడిపి నాయకులు స్వతంత్రతేజ్ (బాబీ), వీర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రసన్నాంజనేయస్వామి పాలకమండలి ప్రమాణస్వీకారం



అద్దంకి, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం శనివారం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు పాలకమండలి సభ్యులుగా నియమితులైన చుండూరి మురళీసుధాకర్, ఆకుల కోటేశ్వరమ్మ, బత్తుల చంద్రశేఖర్, నూతి లక్ష్మీప్రసాద్, మద్దా సునీత, ఏల్చూరి వెంకట నారాయణమ్మ, ధూళిపాళ్ల వెంకటరత్నం, గొర్రెపాటి పద్మజ, అరబోలు నాగమ్మ, దేవరపల్లి సురేష్ బాబు, కొనంకి సుబ్బారావు ప్రమాణం చేస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు తొలి సమావేశం నిర్వహించి పాలకమండలి చైర్మన్ ను ఎన్నుకుంటారు. ప్రసిద్ధి గాంచిన ఈ ఆలయ పాలకమండలి చైర్మన్ గా ఇప్పటి వరకు చిన్నకొత్తపల్లికి చెందిన మానం ఉమాకాంత్, అద్దంకి పట్టణానికి చెందిన మట్టుపల్లి నాగేశ్వరరావు, కురిచేటి నాగేశ్వరరావు (కృష్ణ), శ్రీరాం వెంకటేశ్వర్లు, చిన్ని శ్రీమన్నారాయణ, కోట శ్రీనివాసకుమార్ లు పని చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు గత నెల 24వ తేదీన రాష్ట్రప్రభుత్వం నూతన పాలక మండలి నియామకం ఉత్తర్వులు ఇచ్చారు. పాలకమండలి చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ ఎన్నిక.. లాంఛన ప్రాయమే..



## గోగులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం చావలిలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామ దేవత గోగులమ్మ తల్లి కి జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, వేమూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు వూసా రాజేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూలు,పండ్లు, టెంకాయలు సమర్పించి మొక్కుబడులను చెల్లించుకున్నారు.

## సామూహిక ఎలుకల నివారణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని అన్నీ గ్రామాల్లో శనివారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం జరగనున్నదని మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మరెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఏవో బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించటం కోసం ఇప్పటికే బ్రోమా డయోలిన్ మందును మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచటం జరిగిందని ఆయన అన్నారు. కావున మండలం లోని ప్రతీ రైతు తప్పని సరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని మందులను తీసుకువెళ్లి ఎలుకల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన కోరారు.ప్రతి రైతు ఈఅవకాశాన్ని వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నగరం, మేజర్‌న్యూస్: నగరం మండల పరిధిలోని 33కెవి ఉల్లిపాలెం ఫీడర్‌లోని ఉల్లిపాలెం 33/11కెవి సబ్ స్టేషన్, 33/11 అడవులదీవి సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా రేపు అనగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెరుకుపల్లి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్. సురేష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉల్లిపాలెం ఫీడర్ పరిధిలోని ఉల్లిపాలెం, సజ్జావారిపాలెం, మంత్రిపాలెం, కట్టవ, బుద్దాం లంక, పమిడిమర్రు, కొలగానివారిపాలెం, ఏలేటిపాలెం, చిరకాలవారిపాలెం, బెల్లంవారిపాలెం, ధూళిపూడి, అద్దంకి వారిపాలెం, దాని పరిసర ప్రాంతాలు, 33/11 అడవులదీవి సబ్ స్టేషన్ పరిధిలోని అడవులదీవి, చంద్రబాబు చంద్రమౌళినగర్, పల్లిపాలెం, గుణ్ణంతిప్ప, కొత్తపాలెం, ముక్తేశ్వరపురం, కేసనవారిపాలెం, పరిశావారిపలెం, జంపానివారిపాలెం దాని పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రత్యేక పూజలు



దర్శి, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా దర్శిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దర్శి నియోజకవర్గం టిడిపిఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ప్రజలు అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. శక్తిఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే ఈనవరాత్రి సందర్భంగా అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని తొమ్మిది అవతారాల్లో దర్శించుకున్నాం. రాక్షస సంహారంతో లోకానికి శాంతి సౌభాగ్యాలు తెచ్చిన ఆ తల్లి శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు. చల్లని చూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై, దర్శి నియోజకవర్గ ప్రజలపై ఇదే విధంగా కొన సాగాలని అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా దర్శిలోని ఆర్యవైశ్య నాయకులు మహిళలు డాక్టర్ లక్ష్మీని ఘనంగా సత్కరించి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం దర్శి పట్టణం అద్దంకిరోడ్‌లోని శ్రీ కనక దుర్గమ్మ వారి దేవస్థానంలో పూజల నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి-సుబ్బారావు, జిల్లాఆర్యవైశ్య అధ్యక్షులు బొగ్గావరపు సుబ్బారావు, దేవతి మహానంది, ఆర్యవైశ్య మహిళలు, దర్శి పట్టణం, నియోజకవర్గంలోని కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## విజయదశమి వేడుకలలో ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమ్మవారిశాల ఆలయం నందు విజయదశమి సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బట్టగిరి మురళీధర్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్, పిచ్చయ్య, శివ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఇమ్మడి కాశీనాథ్‌ను ఘనంగా సత్కరించారు.



## మద్దులూరులో రీసర్వే ప్రక్రియ ప్రారంభం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దులూరు గ్రామంలో శుక్రవారం తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి పర్యవేక్షణలో రీసర్వే ప్రక్రియను ప్రారంభించారు. మొదట మద్దులూరు గ్రామంలో రీ సర్వేపై గ్రామ సభ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. భూములకు సంబంధించి రైతులకు ఎంతగానో ఉపయోగపడే ఈ రీసర్వే ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని తాహసిల్దార్ నారాయణరెడ్డి కోరారు. ముఖ్యంగా రైతులు తమ భూములకు సంబంధించి హక్కు పత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సర్వే బృందానికి రైతులు సహకరించాలని తాహసిల్దార్ నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎం.రాజేష్, మద్దులూరు గ్రామ అభివృద్ధి నాయకులు నువ్వల మీరయ్య, వి.ఆర్.ఓ కె.హనుమంతరావు, గ్రామ సర్వేయర్ అశోక్, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మాగాంధీ అదేవిధంగా మాజీప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను గురువారం మండల టిడిపి కార్యాలయంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీజీ,శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశప్రజలు స్వంతహక్కులు కలిగి స్వేచ్ఛగా స్వతంత్రంగా ఉండటానికి మహాత్మా గాంధీఅహింసా మార్గంలో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించి బ్రిటీషు పాలకులపై పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని అదే విధంగా ప్రతిఒక్కరు గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు కృషి చేసి స్వచ్ఛభారత్ చేపట్టాలని గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, ఇండ్ల వెంకటసత్యం, యన్.సి. మాలకొండయ్య, తోడేటి గోపి, చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఏ.రామకృష్ణంరాజు, జి.శ్రీనివాస వర్మ, పోకల మాల్యాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, రేనాటి వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, పలువురు నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారం బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి గాంధీజీ జీవితం, వారి ఆచరణలు దేశానికి ఇచ్చిన మార్గదర్శకత్వం గురించి ప్రసంగించారు. అనంతరం పొదిలి అమ్మవారి శాల వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.డి. ఖాదర్బాషా, మెహబూబ్ భాష, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసరావు, ఆర్‌ఎస్ఎస్ బాల శ్రీను, మాజీ మండల అధ్యక్షుడు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నూతక్కి నాగేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల ఆలయ కమిటీ నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక



చీరాలరూరల్, మేజర్‌న్యూస్: సీతారాముల వారి ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం అని నూతన ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బాపట్ల జిల్లాచీరాల నియోజకవర్గం పరిధిలోని వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ పాపాయి పాలెం రోడ్డులోని గోపాల్‌నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ సీతారాముల వారి ఆలయమునకు సంబందించి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆలయకమిటీ గౌరవ అధ్యక్షులుగా గోపాల్‌స్వామి, అధ్యక్షులుగా పిన్నిబోయిన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షు లుగా వెలగాల శ్రీనివాసరావు, ట్రజరర్‌గా కీర్తి సురేష్, సెక్రటరీగా దుబ్బాటి సతీష్,జాయింట్ సెక్రటరీగా కిరణ్ కుమార్, ఆలయకమిటీ సభ్యులుగా ఈర్ల కృష్ణ, ఎం.గోపి, టి.సాయి, మొదలు వారు నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ఆలయ కమిటీ సభ్యులు అందరం కలిసి సమన్మయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శ్రీ సీతారాముల ఆలయ ఏర్పాట్లు చూస్తామని, ఆలయ అభివృద్ధిలో భక్తుల సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ఎటువంటి అవకతవకలు లేకుండా ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు స్వామి వారి ఎదుట ప్రమాణం చేశారు.



## మల్లిపెద్ది వెంకటసుబ్బయ్యకు అన్నా ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ స్థానిక నెహ్రూ బజార్ నందు తొలి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ పెద్దలు మల్లిపెద్ది వెంకట సుబ్బయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు వెంకట సుబ్బయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఉపాధిహామీ పథకం పనులపై గ్రామసభ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధికి ఉపాధిహామీ పథకం కింద చేయవలసిన పనులను గుర్తించాలని గ్రామస్థులతో ఏపీఓ శ్రీనివాసనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుంతచెన్నంపల్లె గ్రామంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంభందించి గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టవలసిన పనుల గురించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద రహదారులు, ఉద్యానవన పంటలు, మొక్కలు పెంపకం, పొలాల్లో కుంటలు నిర్మాణం తదితర పనులను చేపట్టవచ్చని అందుకనుగుణంగా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఓ నాయక్, ఉపాధి సిబ్బంది కోటగిరి ప్రసాద్, నాయకులు కోటగిరి శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గాడిపత్రి వెంకటరావు మృతి తీరనిలోటు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు మండల టిడిపి అధ్యక్షులు గాడి పత్రి వెంకటరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీకి సేవలు చేస్తున్న వెంకటరావు మండలంలో పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని రమేష్ బాబు అన్నారు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని టిడిపి గెలుపులో మండలంలో ప్రముఖ పాత్ర వహించాలని రమేష్ బాబు అన్నారు ఫ్రాన్స్ లో ఉన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంకటరావు మృతి వార్త విని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారని విదేశీ పర్యటన ముగించుకుని రాగానే వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటారని రమేష్ బాబు తెలిపారు.

## ముగిసిన దసరా వేడుకలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్:గత తొమ్మిది రోజులుగా మండలంలోని ప్రధాన దేవాలయాలలో ప్రారంభమైన నవరాత్రి వేడుకలు బుధవారంతో ఘనంగా ముగిశాయి తొమ్మిది రోజులు పాటు తొమ్మిది రకాల అలంకారాలతో అమ్మవారిని అలంకారాలు చేశారు. పదవరోజు గ్రామాలలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com





## పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకు వచ్చే పర్యాటకులు అద్భుతమైన అనుభూతి పొందేలా చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో క్యారవాన్ బస్సును పరిశీలించారు. పర్యాటక అభివృద్ధి దిశగా క్యారవాన్ టూరిజం రాబోయే రోజుల్లో నూతన వరవడిని చూపుతుందని ఆయన అన్నారు. క్యారవాన్ బస్ సౌకర్యాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ క్యారవాన్ వాహనాన్ని సూర్యులంక బీచ్‌లో పర్యాటకుల సందర్శనకోసం శని, ఆదివారాలలో ఉంచుతామని ఆయ న చెప్పారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, టూరిజం శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేణుగోపాలస్వామి పార్వేట మహోత్సవం





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామసమేత వేణుగోపాలస్వామి ఆలయంలో విజయదశమి పర్వది నాన్ని పురస్కరించుకొని నిర్వహించిన 'పార్వేటమ హెూత్సవం' కన్నులపండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి ఈడ్గుల చెన్నకేశవరెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు పర్యవేక్షణలో ఈ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ దసరా మహెూత్సవానికిశాశ్వత ఉభయదాతలుగా, క్రి,శే,కోలగట్లకాశిరెడ్డి, ధర్మపత్ని యోగమ్మమరియు వారికుటుంబ సభ్యులు వ్యవహరిం చారు. వారి కుమారులు కోలగట్ల భాస్కరరెడ్డి, ధర్మపత్ని నారాయణమ్మ,క్రిశే కోలగట్ల శివరామ కృష్ణారెడ్డి, ధర్మపత్ని రమాదేవి, కోలగట్ల వెంకటనారాయణ రెడ్డి, ధర్మపత్ని నాగలక్ష్మి, కోలగట్ల పిచ్చిరెడ్డి, ధర్మపత్ని ఇందిరమ్మ, కోలగట్ల రామ్మోహన్ రెడ్డి, ధర్మపత్ని సుబ్బరత్తమ్మ, ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. పర్వేట మహెూత్స వానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి బి.దేవేందర్ రెడ్డి, దంపతులు, మార్కాపురం శ్రావణి హాస్పిటల్ అధినేత డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, హాజరైస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయప్రధాన అర్చకులు కారంపూడి రమణాచార్యులు, కారంపూడి సాయి మోహన్ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలునిర్వహించారు. అనంతరం, శ్రీరుక్మిణీసత్యభామ సమేతవేణుగోపాల స్వామి,ఉత్సవమూర్తులను గ్రామ మాడవీధుల్లో భక్తుల దర్శనార్థం ఊరేగించారు. ఈ యాత్రలో భాగంగా జమ్మిచెట్టు వద్దకు చేరుకొని, ఆలయఅర్చకులు శాస్త్రోక్తంగా, ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి నీరా జనాలు పలికారు.దసరా మహెూత్సవానికి విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి బి దేవేందర్,రెడ్డి, నితర్లుపాడు గ్రామానికి చెందిన లాయర్ వనపర్తి నాగేంద్ర పుష్పగుచ్ఛ ముతోశాలువతో సత్కరించారు. శ్రీశైలం వాసవి సముదాయ సత్రం సభ్యులు పోలేపల్లి జనార్దన్ రావు, గ్రామ పెద్దలు, కశెట్టి జగన్ బాబు, కాలంగి పెద్ద శ్రీనివాసులు, ఈర్లవెం కటయ్య, వాడేలకృష్ణప్రసాద్, గోసు వెంకటేశ్వర్లు, నడికట్టు కృష్ణారెడ్డి, కోలగట్ల నారాయణరెడ్డి, గాయంలక్ష్మీరెడ్డి, ఎన్సీకృష్ణారెడ్డి, గాదంశెట్టిశేషగిరిరావు, దోగిపర్తి మల్లికా ర్జున, చినమన గౌండ సుబ్రహ్మణ్యం, జవ్వాజి జనార్దన్, పార్లపల్లి ప్రసాద్, కొలగట్ల వీర రెడ్డి, భవనం రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో పట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ టిడిపి కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని, అందుకు మద్దతుగా నేడు తాము టిడిపిలో చేరుతున్నట్లు స్థానికంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన షేక్ అబ్దుల్లా, ఆషిక్, షేక్ మున్నా, ఖాదర్, రహమతుల్లా, మాలిక్, అల్తాఫ్, నూర్, హుస్సేన్, అమీర్, వినోద్, అశోక్, ఈశ్వర్, సుబ్బారెడ్డి, అంకయ్య, రమారెడ్డీ, ఖలీల్, రసూల్, అబ్దుల్ మరియు టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్ లోక్కు రమేష్, ప్రధాన కార్యదర్శి పందీటి రజిని బాబు, బద్రి బాషా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా గుంటుపల్లి శ్రీను నూతన గృహప్రవేశం



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు నూతన గృహప్రవేశం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని పువ్వాడి లక్ష్మయ్య అపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన ఈ గృహప్రవేశానికి నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు హాజరైనారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గుంటుపల్లి శ్రీనివాసులు కేవలం నాయకుడే కాదు పార్టీ కోసం రాత్రింబవళ్ళు శ్రమించే యోధుడన్నారు. గుంటుపల్లి శ్రీనివాసులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీని వాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, అడు సుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, ఉప్పల పాటి హరిబాబు, షేక్. గౌస్ బాషా, దయందే శివశంకర్, పందిటి హరీష్, ఆరెకొండ హరిప్రసాద్ పాల్గొన్నారు.





## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: ఎమ్మెల్యే

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వరదల కారణంగా నష్టపోయిన వాణిజ్య పంటలు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు.శుక్రవారం సాయంత్రం మండలంలోని ఓలేరు, పెదపులివర్రు గ్రామాలలో ఆయన నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు.కృష్ణా నదీ వరదల ప్రభావంతో మునిగిపోయిన అరటి పసుపు కంద తమలపాకు తదితర వాణిజ్య పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని,ప్రభుత్వం తక్షణం పంట నష్టాలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా అధికారులు చర్యలు చేప ట్టాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రో లు పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి రమేష్,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, నూత క్కి దినకర్ బాబు, పరుచూరి భాస్కరరావు,జంపని వీరయ్య, బుర్ర గాంధీ భట్టిప్రోలు మండల పరిధిలోని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని,రైతుల పక్షాన నిలబడి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.





## మల్లేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్నం లో ఇసుకపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు దసరా నవరాత్రులు సందర్భంగా చివరి రోజు గురువారము దేవాలయములో శమీ పూజా కార్యక్రమము అత్యంత వైభవపేతముగా జరిగినది ఈ సందర్భమున రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ స్వామివార్లకు పట్టు వస్త్రములు సమర్పించారు. భక్తులు మహిళా తల్లుల భజన కార్యక్రమములు లలితా సహస్ర నామ పారాయణ జరిగినలు జరిగినవి అనగాని శివప్రసాద్ అర్చక స్వాములచే పండిత ఆశీర్వచనం చేయించి అమ్మవారి అయ్యవారి శేష వస్త్రములు ప్రసాదములు అందజేసినారు. భక్తులకు కూడా ప్రసాద వితరణ జరిగినది భక్తులు సుమారు 800 మంది ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనినారు అత్యంత వైభవోపేతముగా ఈ సంవత్సరము సదరు దేవాలయములో దసరా నవరాత్రి ఉత్సవములు అత్యంత వైభోగముగా జరిగినవి ఈ పూజ కార్యక్రమములలో ఇసుకపల్లి పాల ఉత్పత్తి దారుల సంఘ అధ్యక్షులు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు అయినా ముత్తవరపు స్వతంత్ర తేజ్ కుమార్ (బాబి) గుర్రం మురహరి, నల్లూరి వెంకటేశ్వరరావు, రేపల్లె పట్టణంలో గల సిటీ కేబుల్ నిర్వాహకులు మాగంటి సాంబశివరావు, కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు, అర్చక స్వాములు కొమ్మూరు శివరామకృష్ణ ప్రసాద్, కొమ్మూరు పవన్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాయిబాబా మహాసమాధి వేడుకలు





కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం విజయదశమి సందర్భంగా సాయిబాబా 107వ మహాసమాధి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. దశరా ఉత్సవాలకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. సాయిబాబా దేవస్థానం భక్తులుతో పోటెత్తింది. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఉత్సవములులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ వారు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని ఘనంగా సత్కరించారు. సాయిబాబా మహాసమాధి కార్యక్రమం సందర్భంగా సాయిబాబాను పూలతో అందంగా అలంకరించారు. వేదపండితులు ఏర్పాటు చేసిన బాబా సమాధి అలంకరణను పూలతో అలంకరించారు. వేలాదిమంది భక్తులుకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. పిప్పళ్ల ప్రసాదు నిర్వహించిన సాయి గానలహరి కార్యక్రమం భక్తులును ఆకట్టుకుంది. డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సత్రాల సముదాయం జాతీయ ఛైర్మన్, జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ అద్దంకి రంగబాబు, డీఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్, సీఐ ఖాజావలి, ఎస్ఐ శ్రీ రామ్, తహసీల్దార్ ఆకుల రవిశంకర్ నాయుడు లు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, గౌరవ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, బోయళ్ళ తిరుపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్, కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు,మండ్ల వెంకటేశ్వర్లు, శ్రీరాం మురళి, తంగుటూరి గోవింద రావు, నార్ల పాటి సాంబశివరావు, వీసీ రామశాస్త్రి, అంగులూరి చెంచులు, సహాయ కార్యదర్శిలు సాని కొమ్ము తిరుపతి రెడ్డి, బేదంశెట్టి వీరయ్య నాయుడు, కమిటీ సభ్యులు ఒంటేరు పెద్దన్న, రాచర్ల నరేష్, బచ్చు వెంగళరావు, తమ్మినేని శీను, పాల్వాది జయరాం, అగస్త్య రాజు హనుమంతరావు, మునగా ప్రసాదు, పాల్వాది జగదీష్, అద్దంకి సుబ్రహ్మణ్యం, గాదంశెట్టి ప్రసాదు, తాళ్లూరి చంగాలయ్య, పసుపులేటి అరుణోథర్, పల్లా మాలకొండ్రా రెండు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మతల్లి





పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాల పాడు అంకాలమ్మ దేవస్థానంలో దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా 11వ రోజు శ్రీ అంకాలమ్మతల్లి రాజ రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కష్టాలు, ఆటంకాలు, సమస్యలు అధిగమించి,ధైర్యం శక్తి, ధర్మ మార్గాన్ని ఇస్తూ అంకాళమ్మ తల్లి కృపా కటాక్షములు అందించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు ఎ.వెంకట రమణ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణలతో అంకాళమ్మతల్లికి పూజా కైంకర్యములు నిర్వహించారు. ఉభదాతలుగా దేవస్థానం చైర్మన్,ప్రముఖ విద్యావేత్త డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మరియు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయ లక్ష్మి, నేలటూరి డిబ్బారెడ్డి, కల్లూరి రవికుమార్ రెడ్డిలు వారి కుటుంబ సభ్యులు పూజలో పాల్గొన్నారు. అమ్మ వారి పల్లకి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విజయదశమి వేడుకల్లో పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమాంసా, ఏఎంసి డైరెక్టర్ రోళ్ల శ్రీనివాసులు, శ్రీ వీరిశెట్టి కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, బిట్స్ డైరెక్టర్ బెల్లంకొండ సాహితీ రాయల్, మద్దుల డింపుల్,మద్దుల చార్మి,కార్యనిర్వాహక సభ్యులు, మేకల వెంకట్రావు (చిన్నా), గోంట్ల శ్రీనివాసులు, కె వెంకట రమణ, వి.సుదర్శనరెడ్డి, టిడిపి నాయకులు కల్లూరి రవికుమార్‌రెడ్డి, ఆవులూరి బాల కోటేశ్వరరావు నాయుడు,కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, పెంచికల వెంకట్రావు,భార్గవ నాయుడు, కె.మన్మోహన్ రెడ్డి, కల్లూరి రాజశేఖర్ రెడ్డి, యుద్ధం మహేష్ గ్రామపెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఉభయదాతలు భక్తులకు అల్పాహారం,మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేశారు.



## ధర్మమే గెలుస్తుందని చాటి చెప్పే పండుగే విజయదశమి

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



ముండ్లమూరు మేజర్‌న్యూస్: విజయ దశమి పండుగ పర్వదిన సందర్భంగా ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామం లో శ్రీ అంకాలమ్మా తల్లి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని మనసారా కోరుకున్నానన్నారు. అమ్మవారి ఆశీస్సులు సీఎం నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మెండుగా ఉండాలని, దర్శి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, ఈదర గ్రామ టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# శుభ కార్యక్రమాలలో పాల్గొన్న డాక్టర్ లలిత్‌సాగర్





దర్శి మేజర్‌న్యూస్: మండలంలో జరిగిన శుభ కార్యక్రమాల్లో దరిశి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పాల్గొన్నారు. మండ లంలోని అబ్బాయి పాలెం పోతవరం గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో టిడిపి యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ పాల్గొన్నారు. అబ్బాయి పాలెం గ్రామంలో ఎర్రగుంట్ల శివయ్య జనార్ధమ్మ దంపతుల కుమారుడు కుమార్తె హనీ గోపి తలనీలాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆవుల వారి పుష్ప లంకరణ కార్యక్రమంలో డాక్టర్ లలిత్ సాగర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు పాల్గొని దివ్యశ్రీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దరిశి మున్సిపల్ చైర్మన్ నారపు సెట్టి పిచ్చయ్య దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న సానే సుబ్బయ్య టిడిపి నాయకులు కాట్రాజు నాగరాజు ఇరుగుల పోలి రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో లోవోల్టేజి సమస్య పరిష్కారానికి కృషి

### - ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో లోవోల్టేజి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. పట్టణంలోని బైపాస్ రహదారి ప్రక్కన 8 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన 100 కెవిఏ విద్యుత్ ట్రాన్స్ ఫారంను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫారం వల్ల 9వ వార్డు ముగ్గుబావి వీధి, బోయపాలెం వీధులలో లోవోల్టేజి సమస్య పరిష్కారం అవుతుందన్నారు .పట్టణములో లోవోల్టేజి నివారణకు అదనపు ట్రాన్స్ ఫారంలు ఏర్పాటుకు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు తయారు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ కనిగిరి ఈఈ ఉమాకాంత్, ఏఈ పవన్ కుమార్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రహిమాన్, టీడిపి నాయకులు జంషీర్, బీసి సెల్ అధ్యక్షులు పెన్నా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి: ఎస్పీ



సూర్య, ఒంగోలు కార్పొరేషన్: ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్, డి.సి.ఆర్బీ, డి.టి.ఆర్బీ, పరిపాలన విభాగంలోని సెక్షన్లు, అడిషనల్ ఎస్పీల కార్యాలయాలు, డీపీవో స్టోర్, మెసేజ్ సిస్టమ్ రూమ్, సర్వీస్ బుక్ రూమ్, ఇన్‌వార్డ్ అవుట్‌వార్డ్, రికార్డ్ రూమ్లను పరిశీలించారు. ప్రతి విభాగంలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారుల నుంచి సమాచారం తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ విధులను గురించి విచారించారు. వారు చేపడుతున్న పనితీరును సమీక్షించి, సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు తెలియచేసారు. ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని, రికార్డులను క్రమబద్ధంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పలు అర్జీదారుల నుండి అందే పిర్యాదులను తక్షణమే పరిశీలించి, నిర్ణీత కాలంలో సమాధానాలు పంపాలని ఎస్పీ ఆదేశించారు. స్పంది అందరూ సమయపాలన పాటించాలని, విధులను సక్రమంగా నిర్వహించాలని, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ విధులను బాధ్యతతో నిర్వహించాలి, పనులను వాయిదా వేయడం లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చేస్తే వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. ఎస్పీ వెంట డిపిఓ రామ్మోహన్‌రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఆర్ఐ సీతా రామరెడ్డి తదితరులు ఉన్నారు.

## వాసవి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపట్ల మండలం పిన్నిబోయినవారిపాలెం,కర్లపాలెం మండలం సమ్మెటవారి పాలెం, గణపవరం, నందాయపాలెం, నల్లమోతు వారిపాలెం గ్రామాలలో అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరిగా కామాక్షిదేవికి పూజలు.. వైభవంగా పూర్ణాహుతి





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగను పురస్కరించుకుని జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం దసరా సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని మహిమాన్వితమైన అతిపురాతన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో దసరా సందర్భంగా శ్రీకామాక్షి అమ్మ వారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు కొల్లిపరశ్రీకృష్ణశర్మ వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీకామాక్షి చంద్రమౌళీశ్వర స్వామివార్లకు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టు వస్త్రాలు పూలమాలలతో ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు చేశారు. దసరా పండుగను పురస్కరించుకుని దేవస్థానం ఆవరణమంతా పూల మాలలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా కామాక్షి అమ్మవారిని రాజ రాజేశ్వరిదేవిగా అలంకరణ చేసి కుంకుమార్చన విశేషపూజలు నిర్వహించారు. సాయంత్రం రాజ రాజేశ్వరిదేవి అలంకరణలో ఉన్న శ్రీకామాక్షి అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ప్రతిష్ఠించి శమీపూజ నిర్వహించారు. అనంతరం భక్తుల దేవీ నామస్మరణల కర్పూర హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవతామూర్తుల అనుగ్రహం పొందాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు దేవస్థానం కమిటీ నిర్వాహకులు గ్రామపెద్దలు అన్నారు.



## రైతు బజార్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని తీగలగొందిలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రైతు బజార్‌ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతు బజార్ నిర్మాణం వల్ల వ్యాపారులకు, రైతులకు, కొనుగోలుదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు .రైతు బజార్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పట్టణ యువత అధ్యక్షులు అచ్చాల రవి, సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు, సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కొలిపర్తి మారుతీ కుమార్, కే.ప్రసాద్, గుడిపాటి ఖాదర్, తిరుపాలు, బాలబాబు, అంజి నాయుడు, అహ్మద్, వాజిదా పాల్గొన్నారు.

## ఉచిత హోమియో మెడికల్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ప్రజలు హోమియో వైద్యం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య పిలుపునిచ్చారు. మండలంలోని దేవాంగపురి పంచాయతీలోని షిర్డీ సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవ సందర్భంగా గురువారం ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కమిటీ అధ్యక్షులు సిద్దిబుచ్చేశ్వర రావుమాట్లాడుతూ ప్రతి గురువారం మందిరంలో సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు హోమియోఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ డి.ప్రదీప్ కుమార్, అధ్యక్షులు సిద్ది బుచ్చేశ్వరరావు, కమిటీ కోశాధికారి మారుతూరి బాలాజీ రావు, సహాయ కార్యదర్శి నాసిక పద్మావతి, పృథ్వి లలిత మోహన్, వడగరాజా, గుత్తి పరంజ్యోతి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రజలకు అందాలి

**మొదటి పేజీ తరువాయి** సత్య ప్రకాశ్, డిఆర్ఓ ఓబులేసు, ఒంగోలు చార్టర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తిరువాయి కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేవతు శ్రీరాములు, ఎస్టీపీ అసోసియేషన్ అధ్యక్షులు రోశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణల నిర్ణయాలు సక్రమంగా అమలు చేసి



వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు, సేవలు న్యాయమైన ధరకు అందేలా పర్యవేక్షించే వినియోగదారుల కమిషన్, కేంద్ర ప్రభుత్వ సంస్కరణల ఫలాలు అందించవలసిన ఆన్‌లైన్ మాధ్యమం వస్తు సేవల ఉత్పత్తి, వర్తక వాణిజ్యం నెరిపే వారి కోసం ఏర్పడిన ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఛార్టర్డ్ అకౌంటెంట్స్, అడ్వొకేట్లు, డాక్టర్లు, వినియోగదారులు హాజరైన ఈ జీఎస్టీ అవగాహన సదస్సు 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'కు ముఖ్యఅతిథిగా హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ జీఎస్టీని తగ్గించడం వలన కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని అధికారులకు, చార్టెడ్ అకౌంటెంట్లకు పిలుపునిచ్చారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు అందించకుండా ఎవరైనా మోసాలకు పాల్పడితే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ విత్తనాలకు అనుగుణంగా వ్యాపారస్తులు కూడా తమ వ్యవస్థలో మార్పులు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జీఎస్టీ తగ్గించడం వలన కలుగుతున్న ప్రయోజనాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఈ సమావేశంలో అతిథులు ఆవిష్కరించారు.

# ప్రతి ఒక్కరూ మహాత్ముని బాటలో నడవాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం దర్శి పట్టణం, పొట్టి శ్రీరాములు స్ట్రీట్‌లోని మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలవేసి దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సముపార్జనలో ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నా న్నారు. భరత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులు గాంధీజీ. ఆ మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలి. అప్పుడే మనం కలలు కంటున్న నవ





భారత దేశం సాకారం అవుతుందని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్న, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బొగ్గావరపు సుబ్బారావు, దేవతి మహానంది, ఆర్యవైశ్య నాయకులు, దర్శి పట్టణం, నియోజకవర్గం లోని కూటమి శ్రేణులు ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో పథకాలు అమలు చేయాలి







**మొదటి పేజీ తరువాయి** అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా లో అమలు జరుగుచున్న జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, పీఎం గ్రామీన సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన కింద పేదలకు గృహాల మంజూరు, జల జీవన్ మిషన్ అమలు, అమృత్ 1, 2 పథకాల ద్వారా ప్రజలకు తాగునీటి పథకాలు అమలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, పీఎం సూర్య ఘర్ పథకం అమలు తదితర లక్ష్యాల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించడంతో పాటు గత సమావేశంలో చర్చించిన అంశాలపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపడుతున్న దాదాపు 42రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వాటికి చేసిన ఖర్చు వివరాలను సమీక్షి స్తామన్నారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఈ దిశ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఏఏ సమస్యలను, అంశాలను ప్రస్తావించారో, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ వివిధ కారణాల వలన కొందరి పెన్షన్ తీసివేయడం జరిగిందని, సమగ్ర విచారణ చేసి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ పొజిషన్ సర్టిఫికేట్స్ రాకపోవడంతో చాలా మంది పేద వర్గాల ప్రజలు గృహ నిర్మాణ పథకాలను సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని, పొజిషన్ సర్టిఫికెట్స్ లేనివారికి పొజిషన్ సర్టిఫికెట్స్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కనిగిరి శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ప్రతి పాదించిన తాగునీటి పథకాలకు సంబంధించిన కొత్త పైప్‌లైన్ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నుండి నంద్యాలకు వెళ్ళే దారిలో గిద్దలూరు నుండి సుమారు రెండు, మూడు కిలోమీటర్ల మేర రోడ్డు దెబ్బతిన్నదని, ఈరోడ్డు మరమ్మతులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాగునీటి సరఫరా పనుల్లో భాగంగా పైప్ లైన్లు వేయుటకు రోడ్లను తవ్వడం జరిగిందని, ప్రస్తుతం త్రాగునీటి సరఫరా జరగడం లేదని, తవ్విన రోడ్లకు మరమ్మతులు చేపట్టలేదని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎంపిపి లు, జడ్పీటీసీలు పలు సమస్యలను కమిటీ సమావేశంలో ప్రస్తావించడం జరిగింది.

ఈ సమావేశంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ తగ్గింపుతో జీవన ప్రమాణాలు మెరుగు







**మొదటి పేజీ తరువాయి**

మెరుగుపడుతాయన్నారు. 2016లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో జిఎస్టిని అమలులోకి తేవడం జరిగింద న్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, దాని అనుబంధ రంగాలకు సంబం ధించిన పరికరాలపై గతంలో 12- 18 శాతం వున్న పన్నును 5 శాతానికి తగ్గించినట్టు చెప్పారు. ఈ తగ్గింపు వలన రైతులకు ఆదా అవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుం టున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన మార్పు నాంది పలుకుతూ రెండు స్లాబులకే పరిమితం చేయడం వలన అన్ని వర్గాల ప్రజలు వినియోగించే వస్తువుల రేట్లు గణనీయంగా తగ్గాయని చెప్పారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. జీఎస్టీ 2.0లో రైతులకు పెద్దఎత్తున లబ్ది చేకూరేలా పన్నుల స్లాబులను తగ్గించారన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ముద్రించిన వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి శ్రీనివాసరావు, ఆగ్రో అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన పాలన కోసమే గ్రామ సభలు: ఎంపిడివో

కొమరోలు, మేజర్‌న్యూస్: మెరుగైన పాలన, గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ కలిసి గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో ఎస్.సత్యం గురువారం మండల కేంద్రమైన కొమరోలు గ్రామపంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో తెలియజేశారు. ఈ సందర్భంగా ముందుగా జాతిపిత గాంధీ మహాత్ముని కి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభకు స్థానిక గ్రామ వైస్ సర్పంచ్ దర్శి రమణయ్య అధ్యక్షత వహించారు. అనంతరం స్థానిక గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పనులను, జరగాల్సిన పనులను, నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది.అలాగే గ్రామ ప్రజల నుండి గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు ఇంకా చేపట్టాల్సిన పనుల గురించి సూచనలు సలహాలు స్వీకరించడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిడివో మాట్లాడుతూ గ్రామపంచాయతీలో తప్పనిసరిగా రెండుమార్లు గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంటుందని, మిగిలిన సమయాల్లో నెలనెలా గ్రామసభలు నిర్వహించుకున్నప్పటికీ ప్రభుత్వం నిర్దేశించిన అక్టోబర్ 2 మరియు ఏప్రిల్ మాసంలో తప్పక నిర్వహించాల్సి ఉంటుందని అందులో భాగంగానే నేడు మండలంలో 14 గ్రామ పంచాయతీలలో డిప్యూటీ ఎంపిడివో చెన్నారావు పర్యవేక్షణలో అన్ని గ్రామ సభలు గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు అధికారులతో విజయవంతంగా జరిగాయని తెలియజేశారు. ఈ గ్రామ సభలను ప్రభుత్వం మెరుగైన పాలనను గ్రామ పంచాయతీల అభివృద్ధిని అందరూ కలిసి సమిష్టిగా చర్చించుకుని చేయాలన్న ఉద్దేశంతోనే ఈ విధంగా నిర్వహించడం జరుగుతుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ఛాయ్ బస్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఒంగోలు హైవేలో కొమరోలు మండలం, నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన బైళ్ల అనిల్ నూతనంగా ఏర్పాటు చేసిన 'ఛాయ్ బస్టర్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభించిన ఛాయ్ బస్టర్ మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, పట్టణ నాయకులు బిల్లా రమేష్, వేములపాటి చంటి బద్రి బాషా, మహేష్‌లు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నుండి తక్కువ ధరకే యూరియా అందిస్తున్నారని రైతులు తమ పొలాలలో యూరియా అధికంగా వేసిన ఎడల పైరుకు తెగుళ్లు ఆశిస్తాయని మండల వ్యవసాయ అధికారి చుక్కావిజయ రాజు సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండలంలోని అడవులదీవి గ్రామంలో యూరియా పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా రైతులందరికీ ముందుగా యూరియా వాడకంపై మరియు సామూహిక ఎలుకల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జిఎస్టీపై అవగాహన కల్పించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వస్తుసేవల సేవల(జిఎస్టీ)పై పన్నుతగ్గించి సామాన్యప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ వి.ప్రతాప్ రెడ్డి,పలువురు అధికారులు అన్నా రు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూపర్ జియస్టీ, సూపర్ సేవింగ్స్ మీద అధికారులకు సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించి అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు జిఎస్టీ పన్నులు తగ్గించిన విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించి కిరాణా ప్రొవిజన్స్ ఔషధాలు ఎలక్ట్రికల్ సామానులు సుమారుగా 250పైగా ఇతర వస్తువులపై జిఎస్టీ పన్నులు తగ్గించినందున ధరలు కూడా తగ్గాయని ప్రజలకు తెలియజేసి వ్యాపారస్తులు జిఎస్టీ తగ్గింపు ధరలపట్టీని వినియోగదారులకు తెలిసేలా వ్యాపారసంస్థల్లో బోర్డులు పెట్టించి జిఎస్టీ అవగాహనపై విస్తృతప్రచారం చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ డిఒ ప్రతాప్ రెడ్డి, జిఎస్టీ అధికారి బాజిరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ రమణయ్య,ఏపీఒ శ్రీనివాస నాయక్, ఎపియం యం.లక్ష్మీనారా య ణ, రెవె న్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, పలువురు అధికారులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.





## రైతు సామూహిక ఎలుకల నివారణ చేపట్టాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పంట పొలాల్లో ఎలుకల నివారణకు రైతులందరూ సామూహిక ఎలుకల నివారణ దినోత్సవాన్ని పాటించాలని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ శుక్రవారం తెలియజేశారు.అందుకు సంబంధించి శనివారం అన్ని గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో బ్రోమోడల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రైతులు రైతు సేవా కేంద్రాల వద్దకు నూకలు నూనె తెచ్చుకున్నట్లయితే బ్రోమోడల్ ముందు కలిపి ఇవ్వటం జరుగుతుందన్నారు.మ%శీ%దు కలిపిన నూకలను చిన్నచిన్న పొట్లాలుగా కట్టి రైతులందరూ ఒకేరోజు సామూహికంగా ఎలుక రంధ్రాల వద్ద పెట్టినట్లయితే ఎలుకల నివారణ జరుగుతుందని వివరించారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా శుక్రవారం మండలంలోని వరహాపురం గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు పంట పొలాల సస్యరక్షణకు తీసుకోవలసిన చర్యలను గురించి వివరించారు.ఆయనతోపాటు ఏఈఓ లు,రైతులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌కు 20 అర్జీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని మర్రి చెట్టు సమీపంలో గల సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌కు నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు 20 అర్జీలను సమర్పించారు. సంబంధిత అధికారులకు వాటిని పంపించి సమస్యలు పరిష్కరించనున్నట్టు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల నుండి టిడిపి నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఈ ప్రజా దర్బార్‌లో పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాలలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చీరాల మండలం వాడరేవు జాతీయ రహదారిలో వాకావారిపాలెం వద్ద శుక్రవారం జరిగింది. అందిన వివరాల మేరకు చీరాల మండలం వాడరేవు గ్రామానికి చెందిన టి.బాలాజీ రెడ్డి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నాడు. అయితే అదే మార్గంలో ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనదారుడు రోడ్డు వెంట ఉన్న డివేడర్ పై పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం గమనించిన స్థానికులు వెంటనే 108 వాహన సిబ్బందికి సమాచారం అందించారు. క్షతగాత్రుడుని చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో గుంటూరు తరలించారు. కాగా అవుట్ పోస్ట్ పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## ఉపాధ్యాయుడు రఫీకి గుర్రం జాషువా పురస్కారం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు చెందిన ఉపాధ్యాయుడు ఎస్ ఎం డి రఫీకి తెలుగు దళిత ప్రజల సాంస్కృతిక సంఘం, ఒంగోలు వారి గుర్రం జాషువా పురస్కారాన్ని సుప్రసిద్ధసాహితీవేత్త, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అందజేశారు. ఆదివారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్ లో జరిగిన దళితసాంస్కృతిక-సాహితీమహోత్సవంలో ముఖ్యఅతిథులుచిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్, సంఘం అధ్యక్షులు ఎల్లుట్ల వరుణ్ తేజ ప్రభృతుల సమక్షంలో శాలువా, జ్ఞాపిక, పదివేల రూపాయల నగదుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రఫీని ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందించారు.

## వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆత్మకూరు పంచాయతీలోని కుమ్మరి పాలెం గ్రామంలో కొల్లి వెంకట శేషయ్య, మాధవి కుమార్తె వెంకట దుర్గా వివాహం సందర్భంగా పెండ్లి కుమార్తె ఇంటి వద్ద శుక్రవారం జరిగిన నలుగు కార్యక్రమానికి కందుకూరు నియోజ కవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు.



## బ్యాంకు రుణాలు చెల్లించని డ్వాక్రా మహిళలు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో డ్వాక్రా గ్రూప్ సభ్యులుగా చేరిన కొందరు వ్యక్తులు వేళ్ల తర బడి బ్యాంకు రుణాలు చెల్లించకుండా బ్యాం కర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒకవక్క ప్రభుత్వం డ్వాక్రా గ్రూపు మహిళలకు రుణాలు మంజూరు చేసి ఆర్థిక సహకారం అందించాలని చెబుతుంటే, మరోపక్క బ్యాంకర్లు ఇచ్చిన రుణాలు తిరిగి వసూలు చేసుకోవడం కష్టతరంగా మారడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో గ్రూపులుగా ఉన్న కొందరు డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకొని చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఒకే గ్రూపు పేరుతో వివిధ బ్యాంకుల్లో లక్షలాది రూపాయల రుణాలు తీసుకొని, రుణాలను చెల్లించకుండా బ్యాంకర్ల ముప్పు తిప్పలు పెడుతున్నారని బ్యాంకర్లు వాపోతున్నారు. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 11 గ్రూపులకు కలిపి సుమారు కోటి 15 లక్షల రూపాయల లింకేజీ రుణాలు తీసుకున్నట్లు సమాచారం. బ్యాంకు నిబంధన ప్రకారం నోటీసులు పంపిస్తున్న తీసుకోకుండా తిప్పి పంపిస్తున్నారని బ్యాంకర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జీడీసీసీ బ్యాంకు రేపల్లెశాఖలో రోషిణి, అప్సరా, అప్పని, షాహీన, బిస్మిల్లా, రామకృష్ణ, శ్రీ నాగేశ్వరి, తేజ, జరీనా, ఫైజుల్లా, మహిళ పొదుపు సంఘాల పేర్లతో ఉన్న గ్రూప్ మహిళలు వెంటనే రుణాలు తిరిగి చెల్లించాలని బ్యాంకర్లు కోరుతున్నారు.



## వివాహ వేడుకల్లో జంకె

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని బొందల పాడు గ్రామంలో మారం రెడ్డి వారి వివాహ వేడుకల్లో ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## లాయర్‌పేట సాయిబాబా ఆలయంలో
# శిద్దా రాఘవరావు దంపతుల అన్నసంతర్పణ

### విశేష పూజలు నిర్వహించిన శిద్దా రాఘవరావు దంపతులు, మన్యం ఫణికుమార్ దంపతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయ దశమి పునస్కరించుకొని ఒంగోలు లాయర్ పేట సాయి బాబా మందిరంలో భారీ అన్న సంతర్పణ ఘనంగా జరిగింది.రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆధ్వర్యంలో జరిగిన అన్న సంతర్పణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏటా యధాతధంగా విజయదశమిన శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదానంలో భాగంగా బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి స్వహస్తాలతో అన్నదానం ప్రారంభించారు. బాబా ఆలయ కమిటీ సభ్యులు శిద్దా రాఘవరావు దంపతులకు స్వాగతం పలికి స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, పుష్పమాలతో గౌరవించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వదాలు అందచేశారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులతో గత కొన్ని సంవత్సరాలుగా విజయ దశమి నాడు అన్న సంతర్పణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయి కల్చరల్ మిషన్ కమిటీ సభ్యులు మల్లాది వెంకట సుబ్బలక్షమ్మ, శ్రీధర్ రెడ్డి, డా.ప్రసాద రావు, గంజాం విజయ శివకుమార్, మెడా జయరాజ్, వాసు సాయిరాజ్, సాయిబాబా, చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో 6859 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు లబ్ది

**మొదటి పేజీ తరువాయి** సంబంధిత అధికారులను ఆదేశిం చారు. జిల్లాలో సుమారు 6859 మంది ఆటో క్యాబ్ డ్రైవర్స్‌కు లబ్ది చేకూరుతుందన్నారు.అన్ని నియోజక వర్గాల్లో రవాణా శాఖ మోటార్ ఇన్స్పెక్టర్‌లు అందుబాటులో ఉండి, ఆటో డ్రైవర్లు తో ర్యాలీ కార్యక్రమాల నిర్వహించాడం జరుగుతుందని, నియోజలవర్గాలలో జరిగే కార్యక్రమాలకు ఆటో క్యాబ్ డ్రైవర్స వారి కుటుంబాలని తీసుకురావడం జరుగుతుందని డిటిసి జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ రకాల సేవల కార్యక్రమాలకు సంబంధించి ఇంకా మెరుగుపడి రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండేలా మున్సిపల్ అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు.పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, చెత్త తొలగింపు,డ్రైనేజీ వంటి కార్యక్రమాల్లో ఇంకా మెరుగుపడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగేలా వివిధ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపు మరియు ఆదాకు సంబంధించి ప్రజలకు వివరించాలని, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో గ్రామ సచివాలయాల పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అప్ డేట్ చేయాలని, జిల్లాలోని వివిధ రకాల వ్యాపారస్తులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు జీఎస్టీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ తయారుచేసి షెడ్యూల్ ప్రకారంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఎన్నికల క్లెయిమ్స్ సంబంధించి 256 పెండింగ్ ఉన్నాయని. వీటికి సంబంధించి ఫిజికల్‌గా ఫారంకు నోటీస్ ఉండాలి, ఫారం నింపాలి సంతకం చేయాలన్నారు.6,7 మరియు 8 ఫారాలు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఏఈఆర్ ఓ ల ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ అమలుపరిచేస్తున్న వివిధ పథకాలను పారదర్శకంగా అములు పరచాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి డిఆర్ఓ, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, జీఎస్టీ నోడల్ అధికారి, యశ్వంత్ జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి డిఎల్‌డిఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిని వీడి టిడిపిలో చేరిన పలు కుటుంబాలు

### కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: చింతపూడు పంచాయితీకి చెందిన మాజీసర్పంచ్ రోశయ్య, చిట్టా శివకుమార్, పలువురు గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరినవారికి ఎమ్మెల్యే ఉగ్ర కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న రాష్ట్రాభివృద్ధి అదేవిధంగా ప్రజాసంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారని టిడిపిలో కుటుంబసభ్యులుగా సమన్వయంతో కలిసిమెలిసి పనిచేసి టిడిపి అభివృద్ధికి కృషిచేయాలని తెలిపి టిడిపిలో చేరినవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి డైరెక్టర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, పిఎసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు గుంటిమడుగు శ్రీనివాసవర్మ, ముప్పాళ్ల వసంతరాజు (సర్పంచ్) జి.శ్రీనివాసరాజు, రేనాటి వెంకటేశ్వర్లు, పి.గురుకృష్ణ తదితరులు ఉన్నారు.

# జిఎస్టీ రేట్లు తగ్గింపుతో ప్రజల్లో హర్షాతిరేకాలు

### 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

### పలు వ్యాపార సంస్థల్లో స్వచ్ఛందంగా పరిశీలన



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: జిఎస్టీ రేట్లు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రజలు హర్షాతీరేకాలు వ్యక్తం చేస్తున్నట్లు 20 సూత్రాల అమలు కమిటి ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సూపర్ జిఎస్టీ–సూపర్ సేవింగ్స్' నూతన జిఎస్టీ స్లాబులను అమలు చేస్తున్న తీరును పరిశీలించేందుకు శుక్రవారం ఆయన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌తో కలిసి నగరంలో డిమార్ట్, ఆర్టీసి డిపో సమీపంలోని కీర్తి మెడికల్స్, బాపూజి మార్కెట్ కాంప్లెక్స్‌లో ఆప్కో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల అమ్మకాలన, త్రోవగుంటలోని మహింద్ర ట్రాక్టర్ల షాపును ఆయన స్వయంగా పరిశీలించారు. జిఎస్టీ తగ్గింపు వల్ల కలుగే ప్రయోజనాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తగ్గింపు ధరలు అమలు చేస్తున్నట్లు ఆయా షాపులు ఏర్పాటు చేసిన ప్లెక్సీలు, చార్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా 20 సూత్రాల అమలు కమిటి ఛైర్మన్ దినకర్ మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి నేతృత్వంలోని కేంద్ర ప్రభుబత్వం ప్రవేశపెట్టిన జిఎస్ట 2.0 అమలు అనంతరం వినియోగదారుల అనుభూతిని తెలుసుకోవడం , వారికి అవగాహన కల్పించడం ఆనందంగా ఉందన్నారు. వారి వెంట పలువురు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఉన్నారు.

# పల్లెసీమల్లో ప్రగతి పరుగులు

### పోలవరంలో సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జనార్ధన్, గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు, మేజర్ న్యూస్: పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు గ్రామాల అభి వృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నారని దర్శి నియోజ కవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. పోలవరం గ్రామంలో గురువారం ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ గ్రాంట్ ద్వారా 14 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా 16 నెలల పాలన నడుస్తుందని వివరించారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి పరుగులుతుందన్నారు. ప్రజా రాజధాని అమరావతి పోలవరం పనులు శరవేగంతో జరుగుతున్నాయని దామచర్ల అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు పలు పథకాలను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దామచర్ల జనార్ధన్ అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, కొర్రపాటి శ్రీనివాసరావు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

RISE Krishna Sai Prakasam Group of Instititions (Autonomous)
RISE Krishna Sai Gandhi Group of Instititions (Autonomous)
(Approved by AICTE & Affiliated to JNTUK, KAKINADA)
NH-16, Valluru- 523272,Ongole, Prakasam District, A. P.
Websites : www.risekrishnasaiprakasamgroup.edu.in | Ph: 9502835678
www.risekrishnasaigandhigroup.edu.in | 8790145555

SPOT ADMISSION NOTIFICATION FOR THE ACADEMIC YEAR 2025-26 For B.Tech. (Lateral Entry)

All the students who are seeking spot admission in our RISE Krishna Sai Group of Colleges for B.Tech (Lateral Entry) courses for the following branches are informed to apply at our College office along with all relevant documents in original with one set of xerox copies before 4.00 pm on 02-10-2025.

| COLLEGE NAME | CIVIL | | EEE | | MECH | | CSM | | CSE | | CSD | | ECE | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | OC | EWS | OC | EWS | OC | EWS | OC | EWS | OC | EWS | OC | EWS | OC | EWS |
| RPRA | 0 | 3 | 4 | 0 | 27 | 5 | 0 | 0 | 6 | 0 | 3 | 0 | 0 | 0 |
| RGAN | | | | | | | | | 15 | 0 | 3 | 0 | 2 | 1 |

The Admissions in spot category can be done as per the guidelines of APSCHE & State Govt. Rules

Sd/- Secretary & Correspodent

# విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాలి





కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించేలా విద్యా బోధన చేయాలని మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మావిళ్ళపల్లి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని లింగారెడ్డిపల్లి, మాచవరం, చాకిరాల ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు చేపట్టిన అసెస్‌మెంట్ రికార్డులు, విద్యార్థుల ప్రగతి, మధ్యాహ్న భోజనం అమలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పరిశీలించారు. కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలను విద్యార్థులకు వివరించాలని సూచించారు. డిజిటల్ బోధనను ఉపాధ్యాయులు అందిపుచ్చుకోవాలని తద్వారా విద్యార్థులకు అభ్యసన ప్రక్రియ సుళువవుతుందన్నారు. మాచవరం, చాకిరాల ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని ఉపాధ్యాయులు డిప్యూటీ డీఈఓ దృష్టికి తీసుకపోగా అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

**కిచెన్ గార్డెన్ పెంపకాన్ని అభినందించిన డిప్యూటీ డీఈఓ**

లింగారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్ పెంపకాన్ని డిప్యూటీ డీఈఓ శ్రీనివాసులు రెడ్డి పరిశీలించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులను అభినందించారు. పాఠశాల ఆవరణలో విస్తృతంగా మొక్కలు పెంపకం, కూరగాయల పెంపకం చేపట్టినట్లు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం పథకంలో పాఠశాలలో పెంచిన కూరగాయలనే వినియోగిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతి ఉన్నత పాఠశాలలో ఇదే తరహాలో కిచెన్ గార్డెన్‌ల పెంపకాన్ని అమలు చేయాలని తగు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. డిప్యూటీ డీఈఓ వెంట ఎంఈఓలు రామిరెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాసాచారి, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



## రీసర్వే ద్వారా భూ వివాదాల పరిష్కారం

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలో శుక్రవారం భూ రీసర్వే ప్రారంభించారు. శాటిలైట్ ఆధారిత టెక్నలాజీ ద్వారా భూముల స్పష్టత కోసం చేపట్టిన ఈ రీసర్వే వల్ల భూ వివాదాలు, ఆక్రమణలు, మోసాలు నివారించవచ్చునని ముఖ్యంగా పాత రికార్డులను సరి చేసి, కొత్త డిజిటల్ డేటాతో రైతులకు పాస్ పుస్తకాలు మంజూరు చేస్తారని. భవిష్యత్తులో భూసంబంధిత సమస్యలు లేకుండా ఉండేలా ఇది శాస్త్రీయంగా చేపట్టిన చర్య అని అన్నారు. అధికారులు ఆయా సర్వే నంబర్లలో రీ సర్వే చేయబోయే భూ యజమానులకు 3రోజులు ముందుగానే తెలియజేస్తారని ఆసమయంలో అధికారులతో సహకరించి భూముల ఖచ్చితమైన కొలతలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా స్థానిక తెదేపా నేతలు షేక్ బడావలి, విఆర్ఓ ధారవి, సర్వేయర్ల బృందం రైతులు ఉన్నారు.



## ఎలుకుల నిర్మూలనపై శిక్షణ

రేపల్లె మేజర్‌న్యూస్: అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో రైతు సేవా కేంద్రం అసిస్టెంట్లకు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రైతులందరూ నూకలు నూనెతో రైతు సేవా కేంద్ర ప్రతినిధుల్ని సంప్రదించాలని తద్వారా సామూహికంగా ఎలుకలను నిర్మూలించడానికి ఉంటుందని తెలిపారు. 96% నూకలు రెండు శాతం బ్రోమోడలిన్ ముందు అలాగే రెండు శాతం నూనెను కలిపి పాయిజన్ బైట్ తయారుచేసుకొని రైతులకు చిరు పొట్లాల రూపంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలు రైతు సేవ కేంద్రం ప్రతినిధులు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ, తహసీల్దార్‌కు సచివాలయ ఉద్యోగుల వినతి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జేఏసీ తరపున మండలంలోని 15 సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయంలో ఉండే అన్ని డిపార్ట్మెంట్లు కలిసి ఎంపీడీవోకి, తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. సచివాలయంలో సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృశాఖలకు అప్పగించాలని అభ్యర్థిస్తున్నాం. నోష్నల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. ఆరు సంవత్సరాల పాటు ఒకే క్యాడర్లో సర్వీస్ చేసిన వారికి ఎఎఎస్ ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి. అన్నీ విభాగాల వారీగా ప్రమోషన్ ఛానల్స్ ఏర్పాటు చేసి జిల్లాల్ల వారీగా సీనియారిటీ జాబితా విడుదల చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.25లక్షలమంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులపై సమస్యలపై తీవ్ర మనోవేదనకు గురవుతూ ఆందోళన చెందున్న నేపథ్యంలో ఉద్యోగుల మనోకాంక్షలకు అనుగుణంగా తగిన పరిష్కారం చూపగలరని అభ్యర్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లికి రాజరాజేశ్వరిదేవి అలంకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా గురువారం సిఎస్ పురం లోని వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానం నందు పెద్దమ్మతల్లిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరణ చేసి అర్చకులు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం దసరా సందర్భంగా పెద్దమ్మతల్లి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో రాజరాజేశ్వరిదేవిగా అలంకరణ చేసి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా విజయదశమి సందర్భంగా పట్టణ పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ పెద్దలు నిర్వాహకులు ప్రత్యేక ప్రసాదాలు పంపిణీ చేశారు.

## గాంధీజీ ఆశయ సాధన ప్రతిఒక్కరి లక్ష్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అన్నారు. గురువారం సి.ఎస్.పురం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పులమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా గ్రామస్వరాజ్య స్థాపనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని అదేవిధంగా శుభ్రత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి గ్రామాలను శుభ్రంగా ఉంచాలని గ్రామాల్లో ప్రజలు మొక్కలు పెంచేవిధంగా చూడాలని గాంధీజీ, శాస్త్రి వంటి మహనీయుల ఆశయసాధనకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, పంచాయతీ వార్డు మెంబర్, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పోకల మాల్యాద్రి, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, మహబూబ్ బాషా, స్థానికులు పాల్గొన్నారు.



## కదిరి బాబురావు విద్యాసంస్థల్లో గాంధీ జయంతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని కదిరి బాబురావు విద్యాసంస్థలలో జాతిపిత గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అహింసా మార్గాన్ని అనుసరించి బ్రిటీషు సైనికులను ఎదిరించి వీరోచితంగా పోరాడిన మహనీయులు మహాత్మాగాంధీ అని నేటి యువత గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.




## నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధం

అద్దంకి, మేజర్‌న్యూస్: నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధం అని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ తెలిపారు. మైలవరం మరియు ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని, ప్రభుత్వం ఒక సంవత్సరం పాటు నిషేధించింది అని తెలిపారు. తెల్ల బర్లీ పొగాకు కంపెనీ వారి అగ్రిమెంట్ ఉంటేనే సాగు చేయాలని, ముందస్తు అనుమతి తీసుకొని సాగుచేయాలని సూచించారు. గత సంవత్సరం పొగాకు ధరలు లేక ఇంకా రైతుల వద్ద ఇంకా ఉంది అని మళ్లీ సాగు చేసి ఇబ్బంది పడవద్దని సూచించారు. ఈ పంట నమోదు ఈ నెల 25 వరకు పొడిగించారని రైతులు సాగు చేసిన పంటలు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ సాయి, వ్యవసా య విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో భక్తిశ్రద్ధలతో దసరా వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా గురువారం మండలం లోని గ్రామాల్లో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో దసరా పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సి.ఎస్.పురం, గ్రామాల్లో ప్రజలు వేకువజామున నుండి ఇళ్లముందు రంగుల అలంకరణ చేసి అనంతరం గ్రామాల్లో దేవస్థానాలకు వెళ్లి పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి, రాచూరిపెద్దమ్మతల్లి, భైరవకోన దేవస్థానాల్లో స్వామివార్లు,అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో కామాక్షి అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసిన పల్లకీ నందు ప్రతిష్ఠించి మేళతాళాలు భక్తుల దేవీభక్తి పాటలతో ప్రదక్షిణలు నిర్వహించి హారతులు నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా పెద్దమ్మతల్లి దేవస్థానం నందు అమ్మవారికి పల్లకీ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. దసరా సందర్భంగా దేవస్థానాలు భక్తజనసందడితో పండుగ సందడి నెలకొన్నది.



## సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన

తర్లపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి రైతులకు మండల వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు. వ్యవసాయ పరికరాలపై 12శాతం నుండి 5శాతం జిఎస్టీ తగ్గింపులు జరిపినట్లు తెలి యజేశారు. వ్యవసాయ ట్రాక్టర్లు గతంలో 12శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు ఐదు శాతం జీఎస్టీకి తగ్గుదల వచ్చిందని సూచించారు. వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, డ్రోన్లు, ఆక్వాకల్చర్ పరికరాలు మొదలగు వస్తువుల మీద 7 నుంచి 13 శాతం జీఎస్టీ తగ్గుదల మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్నదేవి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## జీఎస్టీపై రైతులు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులోని-3 రైతు సేవా కేంద్రం వద్ద కూ టమి ప్రభుత్వం నూతనంగా మారిన జియస్టి స్లాబ్ సూపర్ జియస్టీ సూపర్ సేవింగ్స్ గురించి మండల వ్యవసా యాధికారి రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ట్రాక్టర్, పనిముట్లు జియస్టి-18శాతం నుండి 5శాతంకు, ఎరువులు జియస్టి-18శాతం నుండి 5శాతం, బయో పేస్టిసైడ్స్, సూక్ష్మ ఎరువులు 15శాతం నుండి 5శాతం, స్ప్రింక్లర్18శాతం నుండి 5శాతం, ఇతర వ్యవసాయ అనుబంధ పరికరాములు 12శాతం నుండి 5శాతం తగ్గాయని తెలిపారు. ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## టిప్పర్‌ను ఢీకొని ఇద్దరు యువకులు మృతి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఆగి ఉన్న తిప్పను ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందాలని పోలీసులు తెలిపారు మృతి చెందిన యువకులు కే ప్రవీణ్ ఆర్ రాజు గుర్తించినట్టు పోలీసులు తెలిపారు మృతి చెందిన ఇద్దరినీ పోస్టుమార్టం కొరకు ఒంగోలు రిమ్స్కు తలారిచ్చినట్టు ఎస్సై భీ మహేంద్ర తెలిపారు

## అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు



రేపల్లె, మేజర్‌న్యూస్: చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు చేసేవారిపై సస్పెక్ట్ షీట్ కుడా ఓపెన్ చేస్తామని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జున రావు హెచ్చరించారు. శుక్రవారం మండలము లోని పేటేరు గ్రామము లో 12 వ వార్డ్, పాల కేంద్రం బజారు లోని కంబాల ప్రభాకర్ తండ్రి వెంకటేశ్వ రావు (లేట్) అను అతను ఎటువంటి అనుమతి లేకుండా దీపావళి మందులు తయారు చేస్తూ అమ్ముచున్నారని రాబడిన సమాచారము మేరకు, రేపల్లె పోలీస్ స్టేషన్ సి ఐ మల్లిఖార్జున రావు సిబ్బంది అక్కడకు వెళ్లి అతని ఇంటి వద్ద తయారు దీపావళి మందులు లను ముడి సరుకును సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేయడము జరిగిందని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి వివరములు తన సెల్ నంబర్ 9440796169 కు కాల్ చేసి తెలియజేయాలని వారి పేర్లు గోప్యయముగా ఉంచుతామని తెలిపినారు.




## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ 156వ పుట్టినరోజు వేడుకలు మండల పరిధిలో పలు ప్రాంతాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహాలకు పలు ప్రాంతాలలో, చిత్రపటాలకు కొన్ని ప్రాంతాలలో పూలమాలలో నూలు దండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.స్థానిక వాసవి క్లబ్ అధ్యక్షులు బూర్లే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భట్టిప్రోలు రథం సెంటర్లో ఉన్న మహాత్ముని విగ్రహానికి,స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న విగ్రహానికి,అద్దేపల్లి లో బొలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రామ మందిరం వద్ద నున్న విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల సాయిబాబా, తూనుగుంట్ల ఈశ్వరుడు, తూనుగుంట్ల శ్రీధర్,బూర్లె రామ ప్రసాదు,బూర్లే సుబ్బారావు,శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్తా,చన్న వెంకట ఉమామహేశ్వరరావు,మద్దుల చంద్ర కిషోర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకిలో వాహనమిత్ర పథకం ప్రారంభోత్సవం

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వాహనమిత్ర పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం అద్దంకిలో జరగనుందని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర తెలిపారు. మేదరమెట్ల రహదారిలోని ఎస్ వి కన్వెన్షన్ నందు ఉదయం 10.30 గంటలకు జరిగే ఈకార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బంగ్లా రోడ్డు నుంచి రామ్నగర్ ఎస్.వి. కన్వెన్షన్ వరకు ఆటోలతో ప్రదర్శన ఉంటుందన్నారు.

# ఘనంగా ముగిసిన అమ్మవారి ఉత్సవాలు





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో గల శ్రీబగళముఖి అమ్మవారి దేవస్థానములో గత 11 రోజులుగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహొత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవముగా జరిగాయి. ఉత్సవముల ముగింపు పూర్ణాహుతి కార్యక్రమమునకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణర ంజన్ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహంతో సమస్త భక్తజనులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వక్కాణించారు. ప్రముఖ కవి రంగశెట్టి రమేష్ తెనాలి వారు వ్రాసి, బాల గాయకుడు ఆలా పృధ్వి మనోజ్ చేత పాడించి సమర్పించిన ఐదవ నూతన సాంగ్ శ్రీ "బగళముఖి భజే" అనేటువంటి పాటను హైకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగాఆవిష్కరించారు.కార్యనిర్వాణాధికారి ప్రారంభం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కళ్యాణి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ చల్లా బాలా త్రిపుర సుందరి ఆధ్వర్యంలో దాదాపుగా 45 మంది చిన్నారుల చేత అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన అత్యద్భుతంగా జరిగాయి. నాట్యాచారిణి కి దేవస్థానం తరపున మొమెంటు, అందజేసి శాలువాతో సన్మానించారు. విజయదశమి పండుగ సందర్భంగా అనేకమంది నూతన వాహనాలు కొనుగోలు చేసి ఆలయము వద్దకు వచ్చి తొలి పూజా కార్యక్రమం జరిపించు కొన్నారు. విజయదశమి సందర్భంగా ఆలయమునకు కనీవిని ఎరుగని రీతిలో భక్తులు రావడంతో వారందరికీ క్యూలైన్ల ద్వారా శీఘ్రదర్శన ఏర్పాటు, ప్రసాద పంపిణీ, మంచినీటి సౌకర్యము, శానిటేషన్ నిర్వహణ, ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి పర్యవేక్షించారు. మాజీ మంత్రి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తమ మిత్రబృందంతో ఆలయానికి విచ్చేసి అమ్మవా రికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశిష్ట అతిథులకు దేవస్థానం ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వచనము పట్టు శాలువాతో అమ్మవారి జ్ఞాపిక, ప్రసాదములు అందజేశారు. కూటమి నాయకులు నిజాం, మీరా తదితరులు పాల్గొన్నారు.

## చీరాలలో మత్స్యకారులతో కలెక్టర్ భేటీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్ న్యూస్: మండలంలోని అడవి పంచా యతీ పరిధిలోని సముద్రంలోకి కలిసే ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాల్వ ఆక్రమణకు గురైందని గత కొన్ని రోజు లుగా తీర ప్రాంత మత్స్యకారులు ఆందో ళనలు చేపడుతున్నవిషయం తెలిసిందే. మత్స్యకారుల సమస్యను పరిష్కరించే ందుకు చీరాల ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మత్స్యకా రులతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో చీరాల వాడరేవు మత్స్యకారులతోపాటు 9 తీరప్రాంత గ్రామాలకు చెందిన మత్స్యకారుల పెద్దలు సమావేశంలో పాల్గొన్నారు. అడవిపంచాయతీ వద్ద సముద్రం లోకి కలిసే ఈపురుపాలెం స్ట్రెట్ కట్ కాల్వను రియల్ ఎస్టేట్ వ్యాపారి బుర్ల వెంకట్రావు పూడ్చివేసి, కాల్వ చుట్టుపక్కల పెద్ద పెద్ద కొండ రాళ్ళను సముద్రం వరకు వేశారని, మత్స్యకా రులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కాల్వ నుండి బోట్లు సముద్రంలోకి వేటకు వెళ్లే సమ యంలో బండరాలను ఢీకొనడంతో బోట్లు దెబ్బ తింటున్నాయని,కాల్వ స్ట్రెట్‌గా ఉండడంతో సముద్రంలో పోటు సమయంలో సముద్రం లోని నీరు కాలువలోకి ఉధృతంగా రావడంతో కాల్వలో నిలుపుదల చేసిన బోట్లు దెబ్బతిం టున్నాయని, గతంలో ఎల్ ఆకారంలో ఉండే సి మౌత్‌ను స్ట్రెట్ గా చేయడం వల్ల మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని మత్స్య కారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ కాల్వపై ఆధారపడి సుమారు 10 వేల మత్స్య కారులు వేట సాగిస్తుంటారు. కలెక్టర్ గ్రౌండ్ లెవెల్‌లో పూర్తి నివేదికను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో చీరాల బాపట్ల ఆర్డిఓలు, చంద్రశేఖర్ నాయుడు గ్లోరియా డీఎస్పీలు, మహమ్మద్ మోయిన్ బాపట్ల రామాంజనేయులు మచ్చి శాఖ జెడ శ్రీనివాస నాయక్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో నిఘా



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, ప్రజల భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం బాపట్ల జిల్లా ఎస్పి బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు విస్తృతమైన చర్యలు చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాల ద్వారా సముద్ర తీర పర్యాటక ప్రదేశాల్లో, శివారు ప్రాంతాలలో శుక్రవారం నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలోని బహిరంగ ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు, తోటలు, జాతీయ రహదారులకు ఇరువైపులా ఉన్న ప్రదేశాలలో మరియు పర్యాటకులు అత్యధికంగా వచ్చే సూర్యలంక, రామాపురం, వాడరేవు తదితర సముద్ర తీర ప్రాంతాలలో జిల్లా పోలీస్ అధికారులు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారన్నారు. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడమే ప్రధాన లక్ష్యంగా నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. అంతేకాకుం డా సముద్ర తీరాలలో అహ్లాదకరంగా గడిపే యాత్రికుల భద్రత, రక్షణ కొరకు డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్ర వారం ఎంపిడిఓ బి.బాబు రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిపి చిన్న పోతుల హరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. సమా వేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధశాఖ ల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.




## నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వరదల కారణంగా కృష్ణానది పరివాహక లంక గ్రామాల వాణిజ్య పంటల రైతులు నష్టపోకుండా అధికారులు పంట నమోదును సక్రమంగా నిర్వహించాలని ఎంపీపీ దావూరి వెంకట లలితా మల్లేశ్వరరావు అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపి అధ్యక్షతన పరిషత్ కార్యాలయ సమావేశాలలో జరిగింది. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాలకు వాణిజ్య పంటల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,ప్రభుత్వం ఆదుకునేందుకు అధికారులు పంట నష్టల అంచనాలను పారదర్శంగా నమోదు చేయాలని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చయ్య శాస్త్రి, జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ,పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పీరుమోటుదర్గా ముఖద్వార నిర్మాణం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు సమీపంలోని పీరుమోటు మౌలాలిస్వామిదర్గా వద్ద సుమారు ఐదులక్షల రూపాయలతో నూతన ముఖద్వార నిర్మాణానికి చేయూతనిచ్చిన మండలంలోని రేగులచెలక పంచాయతీ గణేశునిపల్లెకు చెందిన బోగోలు మస్తాన్ కుమారులు బోగోలు పెదకరీముల్లా, చిన్నకరీముల్లా సోదరులకు శుక్రవారం పీరుమోటుదర్గా నిర్వాహకులు, ఉప్పలపాడు గ్రామపెద్దలు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో భక్తులకు అత్యంత నమ్మకంతో పేరుగాంచిన పీరుమోటుదర్గా ముఖద్వారం నిర్మాణం అందంగా చేపట్టిన దాతలుకు ప్రత్యేక అభినందనలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు బోగోలు పెదకరీముల్లా, చినకరీముల్లా, దర్గానిర్వాహకులు ముదాంమౌలాలి, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి,, షేక్ ఖాజావలి, చాంద్, మల్లికార్జునరెడ్డి, డిస్కో, రహీం స్థానికులు ఉన్నారు.

# సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ వ్యవసాయ మరియు అనుబంధ రంగాల రైతులకు మేలు చేస్తూ కూటమి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ రేట్లపై అవగాహనకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల కేంద్రంలో శుక్రవారం నాడు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్, విస్తరణ అధికారి గోపికృష్ణ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రికలను రైతులకు అందజేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముప్పాళ్ళపాడు పిఎసిఎస్ చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ మరియు వాటి పరికరాలు, సస్యరక్షణ పరికరాలు, అంతర సేద్యపు పరికరాలు, సస్యరక్షణ పరికరాలు, వరి కోత మిషన్ మరియు కిసాన్ డ్రోన్ వంటి పరికరాలపై జిఎస్టీ రేట్లను 12శాతం నుండి 5శాతంకి తగ్గించడం రైతులకు మరియు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎటువంటి వ్యవసాయ పరికరాలపై ఎంత రాయితీ, రైతులకు ఎంత ఆదా అనే విషయాలను క్లుప్తంగా వివరించి కూటమి ప్రభుత్వం తీసుకున్న ఇటువంటి గొప్ప నిర్ణయానికి రైతులు అందరి తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ట్రాక్టర్ ర్యాలీలో రైతులు అందరూ ఎంతో ఉత్సాహంతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ నినాదాలు చేశారు. ఈ జీఎస్టీ అవగాహన ర్యాలీలో స్థానిక ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి, మండల నాయకులు రెడ్డం తిరుపతిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, కూడలి దశరథ, పెంచికల రామకృష్ణ, తాతిపూడి బుజ్జి, ముక్కు కృష్ణారెడ్డి, కోళ్ళమూడి శివశంకర్‌రెడ్డి, కందుల వెంకటసుబ్బయ్య, ఇతర నాయకులు రైతులు పాల్గొన్నారు.

## మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి, గడియార స్తంభం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ సూక్తులను స్మరించుకుంటూ అందరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మండపాటి ఆంర్రేయ, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా 12వ వార్డు కమిటీ అధ్యక్షులుగా బోనం బ్రహ్మారెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర పంచాయితీ 12వ వార్డు కమిటీ అధ్యక్షులుగా పోతవరం గ్రామానికి చెందిన యువ నాయకులు బోనం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ మేరకు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం వైకాపా ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు, యువ నాయకులు అన్నా కృష్ణ చైతన్య చేతులమీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా బోనం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వైకాపా బలోపేతానికి తన శక్తికి మించి కృషి చేస్తానన్నారు. మార్కాపురం ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు, యువ నాయకులు అన్నా కృష్ణ చైతన్య, వైకాపా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కొనకనమిట్ల ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ యాదవ్, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, కంబాలపాడు మాజీ సర్పంచ్, బీసీ సెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఏసీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహారావు, సీనియర్ నాయకులు బోనం వెంకటేశ్వర్ రెడ్డి, లోమోడ సూర్యనారాయణ యాదవ్, నంద్యాల నాగేశ్వరరావు తదితరు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీతో ప్రజలకు మేలు: ఎంపిడిఓ ధనలక్ష్మి



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఇటీవల పలు రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించడంతో రైతులు, సాధారణ వినియోగదారులకు ప్రయోజనం చూకూరుతుందని మండల ఎపిడిఓ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని గోనసపుడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమంప రైతులకు,వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ట్రాక్టర్ ర్యాలీని ఎంపిడిఓ ధనలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో ఎవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న జీఎస్టీ తగ్గింపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోలన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ట్రాక్టర్ ధరలు 40వేల రూపాయలు తగ్గనున్నట్లు తెలిపారు. ఎపిఎం సుబ్బారావు మాట్లాడుతూ వినియోగదారులు గతంలో ధరను,ప్రస్తుత ధరను బేరీజు వేసుకొని కొనుగోలు చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు శారదమ్మ, వివోఏ రమ్య, పంచాయతీ సెక్రెటరీ,పురుగుమందుల షాప్ డీలర్లు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ నిర్వహించిన ఎస్ఐ





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై జె నాగరాజు ఆధ్వర్యంలో గురువారం విజయదశమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జాతిపిత గాంధీజీకి నివాళులర్పించి అనంతరం స్థానిక సిబ్బంది గ్రామ ప్రజలతో కలిసి పోలీస్ స్టేషన్లోని మెయిన్‌హాల్లో ఆయుధాలను పూజా కార్యక్రమంలో ఏర్పాటుచేసి, పూజారి హరి మంత్రోచ్చారణల మధ్య, భక్తిశ్రద్ధలతో నిష్ఠగా ఆయుధ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనాదిగా, ఆనవాయితీగా సాంప్రదాయ పద్ధంగా విజయ దశమినాడు నిర్వహించే ఈఆయుధపూజ కార్యక్రమం, స్థానిక పోలీస్ స్టేషన్లో సిబ్బంది అంతా కలిసి వేడుకగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఏఎస్ఐ మునాఫ్, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, రైటర్ పీరయ్య, వీరభద్ర, శివకుమార్, రాజేష్, రమేష్ రెడ్డి, ఆలీ, ఇతర పోలీస్ సిబ్బంది హోంగార్డులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు సాగుచేసిన పంటలను విధిగా ఈ క్రాప్ చేసుకోవాలి

### వ్యవసాయ శాఖ అధికారి సంగమేశ్వర్ రెడ్డి

త్రిపురాంతకం, మేజర్ న్యూస్. మండలంలోని గణపవరం, నందూరి వారి పాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి ఈ సంగమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి మండల సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పంటలు పండించే పంటల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే ప్రతి రైతు తమ వేసిన పంటల సాగును ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి ప్రతి రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులు ఉంటారని రైతులు వెళ్లి తమ రైతు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లి రైతులు వేసిన పంటలను వివరాలు తెలిపి ఈ క్రాపు నమోదు చేయించుకోవాలని రైతులను ఆయన కోరారు. కాగా ప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని వినియోగించుకోవాలని భీమాకు సంబంధించిన ప్రీమియం ఐసిఐసి ఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి చెల్లించాలని ఆయన తెలియజేశారు గ్రామంలోని ఆర్ ఎస్ కె సిబ్బంది ద్వారా రైతులకు కావలసిన ఎరువులు ముందుగా బుకింగ్ చేసు కోవచ్చని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారి సంగమేశ్వర్ రెడ్డి వరి పొలాలను సందర్శించి వరిలో ప్రతి రైతు కాలిబాటలు కచ్చితంగా తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విఏఏలు జి మస్తాన్ నాయక్. వెంకటరామిరెడ్డి మరియు రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్ డిపివో రామాంజనేయులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్‌స్టేషన్ రికార్డులన్నీ పరి శీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అదేవిధంగా సిబ్బందితో మాట్లాడి వారి గ్రీవెన్స్ కూడా వివరాలు తెలుసుకున్నారు. బాపట్లటౌన్ ఎస్‌హెచ్‌వో రాంబాబు, ఎస్సై విజయ్‌కుమార్, స్టేషన్ రైటర్ కరిముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘన నివాళి



ముండ్లమూరు మేజర్ న్యూస్. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముండ్లమూరు మండలంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పూలమాలలు పొట్టి శ్రీరాములు విగ్రహం పూలమాలలు వేసి అనంతరం మండలంలోని మారెళ్ళ గ్రామంలోకి వెళ్లి అక్కడ ఆర్యవైశ్యులతో కలిసి మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహము నకు పూలమాలలు వేసి అక్కడ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మట్టా సుబ్బారెడ్డి మండల అధ్యక్షుడు అమర శ్రీరామ్ మూర్తి, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు అమరా నాగ భాను ప్రకాష్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి అమరా ప్రసాద్, కోశాధికారి మిత్తింటి పుల్లారావు, ప్రకాశం జిల్లా యువజన సంఘం కోశాధికారి గార్లపాటి కృష్ణ నారాయణ, సురేష గార్లపాటి సత్యనారాయణ, గార్లపాటి సుబ్బారావు, గార్లపాటి శ్రీనివాసరావు, గునుపూడి సుబ్రహ్మణ్యం, గునుపూడి నరసింహారావు గ్రామంలోని ప్రముఖ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## జ్వాలమ్మ తల్లికి ఎమ్మెల్యే మాలకొండయ్య పూజలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ పరిధి 23వ వార్డ్ దేవి నవరాత్రులు సందర్భంగా జ్వాలమ్మ తల్లి దేవస్థానం వద్ద చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, కౌన్సిలర్లు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.